REGD. NO. H 18

విడిప్రతి 0-30 పై.

16-8-68 శుక్రవారం

ఇంటిస్థలం
అమ్మకం
హరనాథపురం-నెల్లూరు-3 లో
విస్తీర్ణం: సుమారు 65 అంకణములు
వివరములకు:
K. SESHAGIRI RAO,
c/o, M. V. Chalapati Rao,
A. P. P. 1.
Kasikala Agraharam,
NELLORE-1

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 33

15-8-68 గురువారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో

RETURN
of the
Gun Fighter

మెట్రో కలర్ పిక్చర్

# రాష్ట్రంలో దారుణమైన క్షామపరిస్థితి

## సమగ్రమైనదృష్టి, శాస్త్రీయమైన పరిశోధన, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమం-శాశ్వత క్షామ నివారణకు అత్యావసరం!

అనావృష్టి మన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న కొత్తసమస్య. అంటే వర్షాభావం మనకు కొత్తదికాదు. రాయలసీమలాంటి ప్రాంతాల్లో దశాబ్దానికిపైగా వర్షాలు సకాలంలో పడకపోవడం, కరువులు సంభవించడం పరిపాటైపోయింది. కాని క్రితం రెండుమూడు సంవత్సరాలనుండి వర్షాభావానికి గురిఅవుతున్న ప్రాంతాలు విస్తరించిపోతున్నాయి తెలంగాణా జిల్లాలేకాక, కోస్తా జిల్లాల్లోని మెట్టప్రాంతాలుకూడా పంటల నష్టానికి గురిఅవుతున్నాయి. అగష్టుమాసంవచ్చినా వర్షాలులేక పంటలు నష్టపడిపోతున్నవి. మొత్తం 97 తాలూకా ఉన్నాయి.

నిరుడు ఇలాంటి పరిస్థితివల్ల నష్టమైన పంటవిలువ రూ 132 కోట్లు వుంటుందని అంచనా. ఈ సంవత్సరం నిరుటికన్నా, అధికంగానే నష్టముంటుందని వేరే చెప్ప నక్కరలేదు. ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే పరిస్థితి అత్యంత నిరాశాజనకంగా వుంది.

ఈసంవత్సరం పంటలంటూ (మొదటి పంట) పండితే, డెల్టాజిల్లాల్లోను, నాగార్జునసాగరం, తుంగభద్ర, నిజాంసాగర్, కె. సి. కాలవలాంటి పెద్ద ప్రాజెక్టుల ఆయకట్టుల్లోనే. మిగతా ప్రాంతాలు దైవాధీనాలు. ఈ పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం కోరినట్టు కేంద్రం రూ. 22 కోట్లు సహాయ కార్యక్రమాలకోసం ఇచ్చి, వాటిని వెచ్చించడం జరిగినా, చితికిపోయిన రైతు కుటుంబాలపట్ల సానుభూతి వ్యక్తంచేయడమే అవుతుంది కాని మరేమీకాదని ముఖ్యమంత్రి చెప్పారు.

క్రితంవారం స్థానిక పాత్రికేయులను సెక్రటేరియట్‌లో కలుసుకున్నప్పుడు, ముఖ్య

మా హైదరాబాదు
విలేఖరి

మంత్రి మరో విషయం చెప్పారు. తనకు చెరువులులాంటి చిన్న నీటి వనరులపైన విశ్వాసం పోయిందనీ, ఇకముందు పెద్ద ప్రాజెక్టులపైనే శ్రద్ధను కేంద్రీకరించాలని అన్నారాయన. చిన్న నీటివనరులు వర్షాధారాలు. వర్షాలు సకాలంలో రాకపోయినా, చాలినంతగా పడకపోయినా, వీటి వుపయోగం శూన్యం.

వర్షాలు బాగావుండి, పంటలు సమృద్ధిగా పండినప్పుడు, సద్యఃఫలితాలనిచ్చే చిన్న నీటివనరుల పథకాలను చేపట్టాలి కాని, నిర్మాణం పూర్తికావడానికే కొన్ని దశాబ్దాలుపట్టే పెద్దప్రాజెక్టులను చేబట్టి కలలుగంటూ కూర్చోకూడదని వుపన్యాసాలివ్వడం, వర్షాభావం కలిగినప్పుడు పెద్ద ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని దూరదృష్టితో చేబట్టినందుకు తమను తాము అభినందించుకోవడం మన పరిపాలకులకు అలవాటే.

కాని ఒక సమగ్రమైన దృష్టితో, శాస్త్రీయమైన పరిశోధన, ప్రణాళికా రచనాధారంగా ఒక ఇరవై ఇరవైఐదు సంవత్సరాల కార్యక్రమాన్ని రూపొందించుకొని అమలుచేసే తలంపు, ప్రయత్నం ప్రభుత్వంలో కనిపించదు. అసలు వర్షాలు లేకపోతే, పెద్దప్రాజెక్టులు కూడా వుపయోగపడవు. రెండు సంవత్సరాలక్రితం, మనరాష్ట్రం తీవ్రమైన విద్యుదాఘాతానికి గురికావడానికి కారణం, సీలేరులో నీటిమట్టం దిగిపోయి, మాచ్‌ఖండ్ ప్రాజెక్టువద్ద జనరేటర్లు పనిచేయలేకపోవడమేనని మనందరికీ తెలిసిందే. 1965-66 లో, నాగార్జునసాగర్ ఎడమకాల్వలోకి నీరుపారని దుస్థితి ఏర్పడింది.

—కొరవ 4 వ పేజీలో

సింహపురీయుల స్వప్నఫలం-
★
నెల్లూరుకు నవీనం

హోటల్ స్వప్న

(ఏర్ కన్డిషన్డ్)

Hotel Swapna
AIR CONDITIONED
NON-VEGETARIAN HOTEL
FIRST OF ITS KIND IN NELLORE.

గౌరవనీయులైన నెల్లూరు మునిసిపల్ ఛైర్మెన్
శ్రీ ఆనం వెంకటరెడ్డిగారిచే
25-8-68 తేది సాయంత్రం 6-45 గంటలకు
ప్రారంభోత్సవం జరుపబడును.

ఉత్తమ మాంసాహార భోజనశాల

# లోకవృత్తం

లోకసంచారి

## * చైనా మళ్ళీ మనకు ఉపకారం చేయదలచిందావిమి?
## * కమ్యూనిస్టులలో వచ్చిన శుభప్రదమైన పరిణామం
## * కాబోయే (?) అమెరికా ప్రెసిడెంట్ పట్ల రష్యావైఖరిలో మార్పు
## * అమెరికా ఉద్ధరణ నైపుణ్యం

చైనా మళ్ళీ మనకు ఉపకారం చేయదలచినది కాబోలు! సిక్కింవద్ద, కలియచేస్తున్నదట. కానియండి. ఇదీ మనకు మేలే. మొదట చైనా (1962), పిదప పాకిస్తాన్ (1965), ఇప్పుడు రష్యా (1968) చేస్తున్న పనులవలన మన ఐక్యత వృద్ధిచెందినది. దేశ రక్షణ దీక్ష అధికమైనది. రాజకీయంగా ప్రజలకు ప్రపంచానికి అధికమైన జాగృతి కలిగింది. ఈ సమయంలో మళ్ళీ చైనా మన సరిహద్దున పేచీకివస్తే, రానీయండి. ఈ పరీక్షలో మనం తప్పక నెగ్గుతాం. లోకం మనలను క్రొత్తదృష్టితో ఆదరిస్తుంది.

. . .

రష్యా మనకుచేసిన మేలుగాక, ఆ సమయంలోనే చెకోస్లోవేకియాకు గొప్ప మేల్కొల్పును కలిగించింది. చెక్ ప్రజలు తమ సంస్కరణోద్యమ నాయకులను గట్టిగా బలపరచి, లోకవంద్యులైనారు.

కమ్యూనిస్టులలో స్వేచ్ఛతైపోరాడే వారు, ప్రజలను గౌరవించి పార్టీ అధికారాన్ని తగ్గించి—ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచి—ప్రజలకు మార్గదర్శకులుగా పార్టీ సిద్ధపడితే ప్రయత్నం చేసేవారు వున్నారని తెలిసింది. ఈ పరిణామం శుభప్రదం.

ఇట్టి పరిణామానికి మొదట త్రోవ చూపిన యుగోస్లావియానేత మార్షల్ టిటో ప్రాహ (చెక్ రాజధాని) వచ్చి చెక్ ప్రజానీకాన్నీ, సంస్కరణోద్యమ నాయకులను అభినందించి వెళ్ళినాడు.

ఈ సంస్కరణలో విశేషమేమంటే, సంస్కరణతత్వానికి అనుకూలురు గాని నొవోత్నీ వగైరాలను అధికారంలోనుంచి దించినా, వారిపై ఎట్టిరమైన విపరీతచర్య జరగలేదు. అభిప్రాయభేదాలువస్తే అది కారవ్యయోగంద్వారా కాక, ప్రజల మన స్తత్వంలో మార్పుదెచ్చి, ఆ మార్పును గమనించి, వాటిని పరిష్కారం చేసుకోవాలని చెక్ కమ్యూనిస్టుపార్టీలో తీర్మానించు కున్నారు. అనగా స్టాలిన్ పద్ధతిని క్రూశ్చేవ్‌కంటె ఎక్కువగానే చెకోస్లోవేకియా అవలంబిస్తున్నారు. రష్యాయే వెనకబడే వున్నది. ఆ భీతివలన చెకోస్లోవేకియాపై ఎదురుదాడు వేయించవలెనని, తోటి రాజ్యాలను కొన్నిటిని కూడగట్టుకుని చెక్ సంస్కరణవాదులపై ఒత్తిడి తెచ్చింది.

అలుకుమనంలోనైనా నిజ్జానుచూపించి రష్యా క. పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్ చెక్ ప్రజల ఆదరానికి పాత్రుడైనాడు.

. . .

దుబ్‌చెక్ (చెక్ నాయకుడు) పట్ల రష్యానాయకులు చూపిన వైఖరికంటె ఉదాత్తమైనవైఖరిని నిగ్సన్ (కాబోయే (?) అమెరికా ప్రెసిడెంట్!) పట్ల ప్రదర్శించారు. 16 ఏండ్లుగా ఆయనపై రష్యాలో ప్రదర్శించిన మత్సరాన్ని ఒక్కసారిగా మరచిపోయినారు. రాబర్ట్ కెనడీ సంస్మరణలో ఆయన ఒకప్పుడు అంటీ కమ్యూనిస్టు మెక్కార్తీ సహవాసం చేశాడని ప్రస్తావించకుండా వుండలేకపోయిన రష్యన్లు ఇప్పుడు నిగ్సన్ చరిత్రను ప్రకటించడంలో అటువంటి గొడవలను స్పృశించనే లేదు.

ఉదా: 1940 తరువాత మెకార్తీకాలంలో చర్యల అమెరికన్ 'లోక్‌సభ' కమిటీకి రిచర్డ్ నిగ్సన్ అధ్యక్షుడుగా వుండెను. కమ్యూనిస్టులంటే బొత్తుగా గిట్టనివాడని, అమెరికాలో కమ్యూనిస్టులనబడేవారిని వెంటాడి, లేనిపోని నిందలువారిపై మోపి శిక్షింపజేసేకోవడు చెందినవాడని యీ రిచర్డ్ నిగ్సన్ మహాశయుని విషయమై రష్యా పత్రికలలో పూర్వం అభివర్ణించి వున్నారు.

ఈసారి రష్యాప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా'లో అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నిల్చిన అభ్యర్థి (అమెరికా అధ్యక్షపదవికి) రిచర్డ్ నిగ్సన్ తీరుతెన్నుగూర్చి వ్రాస్తూ పైవిషయాలేవీ ప్రస్తావించలేదు.

ఐతే, అభ్యర్థిగా తాను ప్రకటించబడిన గానే, ఆ నిగ్సన్ ఏమన్నాడు? రష్యా ఆదరానికి పాత్రతనుసంపాదించుకునేటట్లే పల్కినాడు: "కమ్యూనిస్టు ప్రపంచంతో సమాధానపు సంప్రదింపులకు సమయం వచ్చింది. రష్యా ప్రజలకూ, చైనా ప్రజ

—కొరవ 8 వ పేజీలో



గత 29 తేది నెల్లూరుకు విచ్చేసిన గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌ని జి. ప. సన్మానించింది. ఛేర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు చదువుతున్న సన్మాన పత్రంలోని అంశం ఏదో శ్రీ దేశాయ్‌గారికి సంతసాన్ని కల్గించినట్లుంది—చప్పట్లు కొడుతున్నారు!

### దేశాభివృద్ధికి పాటుబడేవారికి స్థానంలేదా?

# మహారాష్ట్రనుండి తరిమివేయబడిన ఫెర్రర్ వృత్తాంతం

## —ఇతనికి ఆంధ్రలో ఆశ్రయం?

మహారాష్ట్ర నాయకుల వొత్తిడి మూలంగా మనదేశంనుండి తరిమివేయబడ్డ స్పానిష్‌ఫాదర్ శ్రీ విన్సెంట్ ఫెర్రెర్‌ను తిరిగి ఇండియాకు రప్పించి ఆంధ్రప్రదేశ్‌

> 'వీకెండ్ రెవ్యూ' కథనం

లో ఆశ్రయం కల్పిస్తారా? ఈ పదరు ఫాదరీకి "మీ రాష్ట్రంలో ఆశ్రయం యిస్తారా?"—అని కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అడిగిందట.

మహారాష్ట్రలో వుండడానికి వసతిలేదని తెల్చి తరమగొట్టిన కేంద్రప్రభుత్వం, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వుండడానికి వసతిస్తారని ఎట్లా గ్రహించుకొన్నది?

విదేశీయులు పంపే లక్షలాది ధనసహాయంతో యీ ఫెర్రెర్ నాశిక్‌జిల్లాలో మతాంతీకరణ చర్యలను కొనసాగిస్తున్నాడనే నెపంతో " మహారాష్ట్ర ప్రజలు " ఆందోళన లేవనెత్తి గొడవచేయడంతో ఆ రాష్ట్రప్రభుత్వం కేంద్రంఅనుమతితో అతన్ని దేశంనుంచి వెళ్ళగొట్టింది.

ఇప్పుడు మళ్ళీ అతన్ని భారతదేశానికి ఎందుకు రప్పించాలని అనుకొంటున్నది? ఆంధ్రలో ఆశ్రయం యిప్పించాలని ఎందుకు ప్రాకులాడుతున్నది? ఏమిటీ కథంతా? దీనివెనుక అగమ్యమైన అంశాలేమైనావున్నాయా? అతను నిజంగా నిరపరాధి అయితే మొదట అతన్ని దేశం నుండి ఎందుకు వెళ్ళగొట్టిందాలి? ఇవన్నీ అడగవల్సిన ప్రశ్నలే. వీటన్నిటితో నిమిత్తంలేకుండానే, పత్రికాప్రకటనలరూపంలో ఆంధ్రప్రదేశ్‌లో అప్పుడే కొంత అలజడి వ్యక్తమవుతున్నది.

అసలీ ఫెర్రెర్ ఎవరు? ఏమిటీయన చేసినపనులు?— అనే విషయాలపై మూడు నెలలక్రితం "వీకెండ్ వ్యూ" పత్రికలో

కొరవ 7 వ పేజీలో


### "ఎటువంటి కాలంలోనైనా నాలుగవ ప్రసవము విజ్ఞులు అనుమతించరు," అని కుంతి చెప్పెను.

(మహాభారతము, సంభవ పర్వము)

పాండవ మధ్యముడయిన అర్జునుని పుట్టుక తర్వాత, ఇంకా పిల్లలు కావాలని పాండురాజు తన అభిమతం తెలియజేయగా, నాలుగవ ప్రసవము విజ్ఞులు అనుమతించరనే విషయం, కుంతి పాండురాజుకు గుర్తుకు తెచ్చెను. కాలం మారింది. దానితోపాటు ఆచారాలు, విలువలుకూడా మారాయి: కాని ప్రసిద్ధిగాంచిన రాటి మాటలు మాత్రము వాని ప్రాముఖ్యతను పోగొట్టుకోలేదు. నిజానికి అవి ఇంకొక సందర్భంలో క్రొత్త అర్థాన్ని సంతరించుకొన్నాయి. నేడు "విజ్ఞులు నాలుగవ ప్రసవాన్ని అనుమతించరు" ఎందుకనగా వారు పోషింపగలిగిన వారికంటె ఎక్కువమంది పిల్లలను వారు కోరరు. పిల్లలు కొద్దిమందే వుంటే, ప్రతి ఒక్కరికి ఆలనా పాలనా బాగా జరుగుతుంది. తగినంత ఆహారము, ఆనందప్రదమైన జీవితానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. ఎక్కువ కాన్పులు తల్లి ఆరోగ్యానికి కూడా భంగకరమే.

ఎక్కువ మంది పిల్లలు కలుగకుండా మీరు చూసుకోవచ్చు. మీరు కోరినప్పుడే వారు కలిగేలా చూడొచ్చు. దయచేసి దగ్గరలోనున్న కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించండి. ఉచిత సహాయాన్ని పొందండి.

పరిమిత కుటుంబం సుఖానికి మూలం



